మనం
అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
శనివారం - 28 - మార్చి - 2026 : పేజీలు 8

# మర్తాడులో ఘనంగా సీతారాముల కళ్యాణం



## పట్టు వస్త్రాలు అందజేసిన వాల్మీకులు

**నంతపురం మార్చి 27 మనం న్యూస్ :** గార్లదిన్నె మండల పరిధిలోని మర్తాడు గ్రామంలో శ్రీరామ నవమి పండుగ సందర్భంగా గ్రామం లోని గ్రామ ప్రజలు శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని వాల్మీకులు ముందుగా శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహానికి ఘనంగా పూజలు నిర్వహించి వాల్మీకి కుల బాంధవులు ఆధ్వర్యంలో సీతమ్మ అమ్మవారికి ,శ్రీరాములు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోనివాళి మేకులుపెద్దఎత్తున పాల్గొన్నారు.

# కమనీయం...రామలోరి కళ్యాణం

- నలుబోలు మధు ఆధ్వర్యంలో కళ్యాణోత్సవం, అన్నదానం
- ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే దగ్గుపాటి



మిగతా 2లో

**అనంతపురం, మార్చి 27 మనంన్యూస్ :** శ్రీరామ నవమి సందర్భంగా పలు దేవాలయాల్లో సీతారాముల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్థానిక 40వ డివిజన్ ఆజాద్ నగర్‌లోని దత్తాత్రేయ స్వామి దేవాలయంలో ఆ డివిజన్ కార్పొరేటర్ రాయల్ శ్రీలక్ష్మీ, మధు దంపతుల ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణోత్సవం కన్నులవిందుగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా



# శ్రీరామ నవమి వేడుకల్లో పరిటాల కుటుంబం

- నసనకోటలో జరిగిన కళ్యాణోత్సవంలో పాల్గొన్న పరిటాల సునీత, శ్రీరామ్
- సందడిగా పార్వేట ఉత్సవం, ముత్యాలమ్మ, దుర్గమ్మ అమ్మవార్ల ఊరేగింపు
- ప్రజలంతా సంతోషంగా ఉండాలని పూజలు

శ్రీరామ నవమి సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో పరిటాల కుటుంబసభ్యులు పాల్గొన్నారు. రామగిరి మండలం నసనకోటలో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ పాల్గొన్నారు. ఈ వేడుకల్లో కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లారు. స్వామి వారి కళ్యాణవైభవాన్ని తిలకించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించిన పార్వేట ఉత్సవంలో కూడా పాల్గొన్నారు. గ్రామంలో ముత్యాలమ్మ, దుర్గమ్మ అమ్మవార్ల ఊరేగింపు కార్యక్రమం వైభవంగా సాగింది.



**అనంతపురం, మార్చి 27, మనంన్యూస్ :** ఈ ఉత్సవాన్ని వారు తిలకించారు. పిల్లలతో కలసి సందడిగా గడిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ శ్రీరామచంద్రుడు, అమ్మవార్ల ఆశీస్సులు ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. గ్రామస్థులతో కలిసి నవమి వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.స్వామివారి కృపా కటాక్షాలతో రానున్న మూడేళ్లలో ఈ ప్రాంతానికి శాశ్వతంగా సాగునీటి పరిష్కారం చూపుతామన్నారు.



## పెద్దపల్లిలోని శ్రీరాముల వారిని దర్శించుకోవడానికి

# పోటెత్తిన భక్తాదులు



- భారీగా తరలివచ్చిన సుదూర ప్రాంత ప్రజలు పక్క రాష్ట్ర ప్రజలు
- ప్రతి ఒక్కరికి భోజన సౌకర్యం ఏర్పాటు చేసిన డాక్టర్ ముక్తియార్ బాషా
- నేటి నుంచి తొమ్మిది రోజులపాటు ఉత్సవాలు
- పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసిన తనకళ్ళు ఎస్సై

**తనకళ్ళు, మార్చి27 (మనంన్యూస్):** మండల పరిధిలోని పెద్ద పల్లి గ్రామంలో శ్రీరామన వమి పండుగను పురస్కరించుకొనిశ్రీరామ నవమి వేడుకల్లో భాగంగా శ్రీరా మనవమి రోజున అయో ధ్యలో ఉన్నటు వంటి దేవాలయ నమూనాను పెద్దపల్లిలో ఏర్పాటు చేయ డం జరిగింది. శుక్రవారం పండగను పురస్కరిం చు కొని వేలాదిమంది ప్రజ లు ఒకపక్క కర్ణాటక ప్రాంతం నుంచి ఒకపక్క చిత్తూరు జిల్లా నుంచి ఒకపక్క అనంతపురం జిల్లా నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున పెద్దపల్లి లో ఉన్న శ్రీరామున్ని దర్శించుకుని స్వామివారి కృపకు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఏడ తరపు లేకుండా భక్తులు పెద్ద ఎత్తున రావడంతో

మిగతా 2లో







# వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు



**హిందూపురం మార్చి 27 మనంన్యూస్ :** శ్రీరామ నవమి పవిత్రమైన రోజున సీతారాముల కళ్యాణ మహోత్సవంలో విరివిగా భక్తాధులు పాల్గొనడం జరిగింది. పట్టణంలోని మేళాపురం లోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామ నవమి సందర్భంగా శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. సూగూరులో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వెభవంగా జరిగింది. శ్రీ సీతారాముల ఆశీస్సులతో అందరికీ

మిగతా 2లో



## నిడగల్లు శ్రీలక్ష్మీనరసింహ స్వామికి ప్రత్యేక పూజలు

- ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు




**అమరాపురం,మార్చి 27,మనంన్యూస్:** అతి పురాతనమైన,ప్రసిద్ధి గాంచిన ఐతి హాసిక క్షేత్రమైన నిడగల్లు క్షేత్రం కొండలో వెలసిన శ్రీ యోగా లక్ష్మీ నరసింహ స్వామికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు దేవాలయం ప్రధాన అర్చకులు హరీష్ బట్టర్ తెలిపారు.ఉదయం స్వామి వారికి వివిధ అభిషేకములు,కుంకుమర్చనలు జరిపి,ప్రత్యేక అలంకరణ చేసి,నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతినిచ్చి,భక్తులకు తీర్థప్రసాదం వితరణ చేసారు.అదేవిదంగా దేవాలయం అభివృద్ధి కమిటి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీరామ నవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.శ్రీరామ సీతమాతలకు ప్రత్యేక పూజలు జరిపి,మహా మంగళ హారతినిచ్చి భక్తులకు పెసర బ్యాళ్ళ,బెల్లం పానకం పంచి పెట్టారు.ఈ కార్యక్రమంలో ఈ ప్రాంత వాసులే కాక,కర్నాటక,ఉమ్మడి అనంతపురము జిల్లాలకు చెందిన వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 6వేల మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసిన యువత



**అనంతపురం, మార్చి 27, మనంన్యూస్** : అనంతనగరంలో శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీరామ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో భారీ రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించగా.. స్థానిక క్లాక్ టవర్ కూరగాయల మార్కెట్ వద్ద అనంత యువత 6వేల మజ్జిగ ప్యాకెట్లను ఉచితంగా భక్తులకు పంపిణీ చేశారు. కులమతాలకు అతీతంగా స్నేహితులు భక్తి భావంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టి, మండుటెండలో రథయాత్రలో పాల్గొన్న వారిదాహార్తిని తీర్చారు. కార్యక్రమంలో గుల్జార్ పేట్ బాల,దేవిశెట్టి మహేష్, రీచార్డ్ జాక్ (చిన్న),సురేష్‌రాయల్, రోహిత్, జావిద్, బన్నీ, సాయినాథ్ రెడ్డి, నవీన్, కృష్ణారెడ్డి, శ్రీకాంత్, చక్రవర్తి, కలిమిశెట్టి వాసు, దినేష్ రాయల్, జిలాన్,రవికుమార్‌యాదవ్,సాయికుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం...ద్విచక్ర వాహనదారుడు మృతి



**బొమ్మనహాల్ మార్చి 27 మనంన్యూస్** : ఐచర్(లారీ) వాహనం ద్విచక్ర వాహనంని ఢీకొనడంతో ద్విచక్రవాహనదారుడు అక్కడికక్కడే మృతిచెందినట్టు అక్కడి వారు తెలిపారు.అక్కడి వారు తెలిపిన వివరాల మేరకు మండలంలోని లాల్ బహదూర్ క్యాంప్ (ఎల్‌బి నగర్) సమీపాన బళ్లారి వయా కళ్యాణదుర్గం ప్రధాన రహదారి గుండా గోనెహాల్ క్రాస్ వైపు నుండి వస్తున్న నేపథ్యంలో రోడ్డు పక్క దారి నుండి ఒక్కసారిగా ద్విచక్ర వాహనం రావడం తో ఒక్క సారిగా లారీ డ్రైవర్ బ్రేక్‌లు వేయడంతో టూ వీలర్ వాహనం ను ఢీ కొట్టి ఐచర్ వాహనం బోల్తా పడిందని వారు తెలిపారు.ఈ ఘటనలో ద్విచక్ర వాహన దారుడు అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడు గౌనూరు గ్రామ నివాసి గాసమాచారం. లారీ డ్రైవర్ కూడా గాయపడగా చికిత్స నిమిత్తం బళ్లారి నిమ్స్ ఆసుపత్రి కి తర లించారు. ఇంకా పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## అంగరంగ వైభవంగా రాములోరి కళ్యాణం

జనసంద్రంగా మారిన కళ్యాణ మండపాలు



**బత్తలపల్లి, మార్చి 28 మనంన్యూస్** : రాములోరి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీరామ నవమి పండుగ పురస్కరించుకొని శుక్రవారం మండలం పరిధిలోని గంటాపురం, గుమ్మలకుంట, లింగారెడ్డిపల్లి, ప్రముఖపుణ్యక్షేత్రం సంగమేశ్వరం, వెంకటగారిపల్లి గ్రామాలలో సీతారాముల కళ్యాణం నిర్వహించారు. ముందుగా స్వామివారి ఉత్సవ విగ్రహాలను రామాలయంలో నుంచివరుడుశ్రీరాముడు వధువు సీతాదేవిలను ఊరేగింపుగా కళ్యాణమండపాల వరకుతీసుకువచ్చారు. అనంతరం పురోహితులు స్వాముల వారి కళ్యాణాన్ని వేదమంత్రాలతో నిర్వహించారు. గ్రామస్తులు వరుడు, వధువులకు పెద్ద పెద్దలుగా ఉండి కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. కళ్యాణ మండపాలు జనసంద్రంగా మారాయి. కళ్యాణ అనంతరం పానకం పన్నారం నిర్వహించారు. అనంతరం సాయంకాలం గంటాపురంలో సీతారాములను గ్రామంలో ఊరేగించారు. అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.



## కమనీయం.. రామలోరి కళ్యాణం

అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు, స్థానికులకు అన్నవితరణ చేశారు.ఈ సందర్భంగా నలుబోలు మధు రాయల్ మాట్లాడుతూ.. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా శ్రీరామ నవమి సందర్భంగా అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణోత్సవం, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మున్నానగర్‌రమేష్,జోగిరాజేంద్ర, స్థానిక నాయకులు మాబుకాన్, ఇనయతుల్లా,సలీం,మోహన్‌కుమార్,ఉద్దేష్,కిరణ్, వంశీ, రాజేష్ పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు

ఆయురా రోగ్యాలు, ఐశ్వర్యం, సుఖశాంతులు కలగాలని భక్తులు మనసారా పూజలు చేశారు.హిందూపురం నియోజకవర్గం హిందూపురం పట్టణంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సూగూరు ఆంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలలో హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి కే పార్థసారధి, నాయకులు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య ,బాలాజీ, వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బేవినహల్లి ఆనంద్,ఆలయ కమిటీ చెర్మన్ చంద్ర శేఖర్,మాజీ చైర్మన్ ఈడిగ రామకృష్ణప్ప, ఈడిగ హరి,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

ఊరంతా భక్తి పరవశం



**గార్లదిన్నె మార్చి 27 మనంన్యూస్** : శ్రీరామనవమి సందర్భంగా లోలూరు గ్రామంలో భక్తిశ్రద్ధలతో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారాముల వారి కళ్యాణాన్ని వేద పండితులు హరినాథ్, మోహన్ స్వామి ఆధ్వర్యంలో బాజా భజంత్రీల మధ్య అంగరంగ వైభవంగా జరిపారు. ముందుగా ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీసీతారాముల కళ్యాణం కార్యక్రమాన్ని భక్తులు అధిక సంఖ్యలో హాజరై కనులార తిలకించారు.సాయంత్రం ఆంజనేయ స్వామివారిని ఎడ్ల బండిపై ప్రత్యేకంగా అలంకరించి గ్రామంలోని వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపులో గ్రామప్రజలు పెద్దఎత్తున పాల్గొని భక్తి భావాన్ని చాటుకున్నారు.



## పెద్దపల్లిలోని శ్రీరాముల వారిని దర్శించుకోవడానికి పోటెత్తిన భక్తాదులు

పెద్దపల్లి యువత మరియు పెద్దమనుషులు అందరూ కలిసి భోజనం ఏర్పాట్లు అయితేనేమి మరియు అన్ని రకాల సౌకర్యాలను దగ్గర ఉండి నిర్వహించినట్లు గ్రామస్తులు తెలిపారు.కులమతాలకు అతీతంగా అదే గ్రామానికి చెందిన ఒక ముస్లిం నేత తన సొంత ఖర్చులతో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారు. శ్రీరామనవమి పండగ వస్తే ముస్లిం నేత అయిన ముక్తియార్ బాషా తన సొంత ఖర్చుతో ప్రతి ఏడాది అంగరంగ వైభవంగా శ్రీరామనవమి వేడుకలు నిర్వహించే వారిని కానీ ఈ ఏడాది అయోధ్య రామ మందిరాన్ని ఎలాగైతే అక్కడ నిర్మించారు అదే నమూనాతో అత్యంత భారీ ఖర్చుతో రాష్ట్రంలోని ఎక్కడా లేనివిధంగా అయోధ్య రామ మందిర సెట్ రూపంలోగ్రామంలో ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సుధూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తాదులకు మూడు పూటల భోజన సౌకర్యం సైతం ఏర్పాటు చేసినారని, ఇతర ప్రాంతాలు అయినటువంటి గ్రామానికి దగ్గర్లో ఉన్న చాక్వెల్ నుంచి, మరియు హైవే పక్కన ఉన్న కుక్కంటి క్రాస్ నుంచి, మరియు ఆమడగూరు ప్రాంతం నుంచి భక్తులకు వచ్చే విధంగా ఉచత బస్సు సౌకర్యం సైతం ఏర్పాటు చేశారని, ముఖ్యంగా గ్రామంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది అత్యంత వైభవంగా సుమారు తొమ్మిది రోజులు పాటు శ్రీరామ నవమి వేడుకలు డాక్టర్ ముక్తియార్ భాష ఆధ్వర్యంలో జరిపించుచున్నారని ప్రజలందరూ పెద్దపల్లి గ్రామానికి విచ్చేసి శ్రీరామున్ని దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అదేవిధంగా తొమ్మిదిరోజులుపాటు ప్రత్యేకమైనటువంటి వసతి స్వామివారికి నిత్య అభిషేకాలు చేస్తున్నారని, గ్రామంలో ఒకముస్లిం వ్యక్తి అయినా, అదే విధంగా ఎంతో సంతోషంగా ఉందని, డాక్టర్ ముక్తియర్ భాషకు గ్రామస్తులు మందరం ఎంతో రుణపడి ఉంటామని ఆయనకు ఎల్లవేళలా శ్రీరాముడు ఆయుర్ ఆరోగ్యాలు కల్పించాలని గ్రామస్తులు ఈ సందర్భంగా తెలిపారు.



# నీలకంఠాపురంలో వైభవంగా ప్రారంభమైన శ్రీరామనవమి వేడుకల ఉత్సవాలు

- శ్రీరాముడి పాదుకులను తలపై పెట్టుకుని ప్రాకారోత్సవంలో పాల్గొన్న చైర్మన్ డాక్టర్ రఘువీరారెడ్డి



మడకశిర,మార్చి 27,మనన్యూస్: ఆధ్యాత్మిక కేంద్రంగా దిన దినా భివృద్ధి చెందుతున్న నీలకంఠాపురం దేవస్థానములో శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా బ్రహ్మోత్సవాలు శుక్రవారం అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధల మధ్య ప్రారంభ మయ్యాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు శ్రీ కోదండ రామ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేకువ జామునే స్వామి వారికి శాస్త్రోక్తంగా పంచామృత అభిషేకం నిర్వహించారు. అనంతరం శ్రీ సీతా రామ లక్ష్మణు లను పట్టు వస్త్రాలు, వివిధ రకాల అపురూప పుష్ప మాలలతో దివ్యంగా అలంకరిం చారు. మహా మంగళ హారతినిచ్చి,భక్తులకు తీర్థ ప్రసాదం వితరణ చేసారు.స్వామి వారి ప్రత్యేక అలంకరణను చూసిన భక్తులు పరవశించిపో యారు. మొదటి రోజు కావడంతో ఆలయానికి భక్తులు పోటెత్తారు. వచ్చిన భక్తులందరికీ ఆలయ కమిటీ వారు తీర్థ ప్రసాద వితరణ చేశారు. దేవస్థానముల కమిటి చైర్మన్ రఘువీరా రెడ్డి దంపతులు భక్తులకు పెసర బ్యాళ్ళు,పానకం పంచి పెట్టారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ ఎన్. రఘువీరారెడ్డి శ్రీరాముడి పాదుకులను తన తలపై పెట్టుకొని, మంగళవాయిద్యాల నడుమ ఆలయ మాడ వీధుల్లో భక్తి శ్రద్ధలతో ప్రాకా రోత్సవంనిర్వహించారు. ఈ వేడుకలో గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జైశ్రీరామ్‌నినాదాలతోఆలయ ప్రాంగణాన్ని మారుమోగిం చారు. రాబోయే రెండు రోజుల పాటు జరిగే కార్యక్రమాల వివరాలను ఆలయ కమిటీ వారు వెల్లడించా రు.మార్చి 28 (రెండో రోజు): శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం,





సామూహిక వివాహాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి.మార్చి 29 (మూడో రోజు): ఉదయం రథోత్సవం, సాయంత్రం వేళలో విశిష్టమైన 'ఉట్ల పరుష' వేడుకలతో శ్రీ రామ నవమి వేడుకల ఉత్సవాలు విజయవంతంగా ముగియనున్నాయి.భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ చైర్మన్ రఘువీరారెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి,కాంగ్రెస్ వర్కింగ్ కమిటి సభ్యులు రఘువీరారెడ్డి దంపతులు శ్రీమతి సునీత రఘువీర్,గ్రామస్తులతో పాటు,గంగుల వాయి పాళ్యం,గోవిందపురం పంచాయతీ గ్రామా ల ప్రజలు,భక్తులు,యాత్రికులు పాల్గొన్నారు.



# భక్తి శ్రద్ధలతో రాముని విగ్రహం ఊరేగింపు



రాప్తాడు,మార్చి 27,మనన్యూస్: రాప్తాడు మండలం ప్రసన్నాయపల్లి పంచాయతీ కళాకారుల కాలనీలో శ్రీరామ దేవాలయం.. ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలోశ్రీరామనవమి పండుగసందర్భంగా శ్రీరాముని విగ్రహం కళాకా రుల కాలనీలో నివాసాల నడుమ ఊరేగింపు నిర్వహించారు. కార్యక్ర మంలో భజన బృందం భక్తులు శ్రీరాముని పాటలు ఆలపించారు. నివాసాల ముందరశ్రీరామునివిగ్రహానికిస్థానికులుపూజలుచేసి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు సాకేఆదినారాయణ, ఓబుల పతి, నరేష్, మల్లికార్జున, అశోక్,శ్రీనివాసులు,చిరంజీవి, ఆంజనేయులు, ప్రసాదు, చిరంజీవి,రాఘవవేణు,గోపాల్,బసవరాజు, మహిళలు,స్థానికులు పాల్గొన్నారు.

# శ్రీరామ స్మరణలతో కిట కిట లాడిన మడకశిర

భక్తులతో కిక్కిరిసిన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాలు



మడకశిర,మార్చి 27,మనన్యూస్: శ్రీరామ స్మరణాలతో మడకశిర పట్టణం భక్తులతో కిటకిటలాడింది.శ్రీరామ నవమి వేడుకల్లో భాగంగా మట్టుబండ శ్రీ ఆంజనేయ స్వామి,చందక చర్ల శ్రీ ఆంజనేయ స్వామి, జిల్లడ గుంట శ్రీ ఆంజనేయస్వామి,మడకశిర పట్టణంలోని మారుతి నగర్‌లోని పంచముఖి శ్రీ ఆంజనేయ స్వామి,శ్రీ షిర్డీ సాయిబాబా దేవాలయం ప్రాం గణంలోని శ్రీ అభయఆంజనేయ స్వామి,పశువుల శ్రీ ఆంజనేయ స్వామి తదితర దేవాల యాలలో శుక్రవారం శ్రీరామ నవమి వేడుకలను భక్తులు అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామి వారికి వివిధ అభిషేకములు,పంచామృతఅభిషేకం జరిపి ,ప్రత్యేక అలంకరణ చేసి,నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతినిచ్చి తీర్థ ప్రసాదంతో పాటు పెసర బ్యాళ్ళు,పానకం,మజ్జిగలను పంచి పెట్టారు.గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి మండలంలో వాడవాడల శ్రీ రామ నవమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకోవడం విశేషం.

# శ్రీరామనవమి ఉత్సాహం వెల్లివిరిసింది



అనంతపురం, మార్చి 27 మనన్యూస్:

అనంతపురం నగరంలోని 45వ డివిజన్ మూడో రోడ్డులో జి ఆర్ ఫంక్షన్ హాల్ సర్కిల్ వద్ద శ్రీరా మనవమి సందర్భంగా ఉట్లమాను ఉత్సవాలు వడ్డెర మిత్ర బృందం ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రెసిడెంట్ దేరంగుల వెంకటేష్, వైస్ ప్రెసిడెంట్ వడ్డే వెంకటేశులు, వి.ఎం శ్రీనివాసులు, వడ్డే పుల్లన్న, వి.ఎం రమేష్, వి.ఎం సత్యమయ్య, బాల రాజు, ప్రకాష్, రాము, కిషోర్, వెంకట్రాముడు, చంద్రశేఖర్ తదితరులు సమన్వయంతో విజయ వంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. దాదాపు 50 సంవత్స రాలుగా శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా ఉట్లమానుఉత్సవాలనునిర్వహించడం ఆనవా యితీగా కొనసాగుతుందని తెలిపారు. భక్తులు తమ కోరికలు తీర్చుకోవాలని భావిస్తూ ఉట్లమాను ఎక్కి ముడుపులు కట్టే ఈ సంప్రదాయం భక్తి, ధైర్యం,ఐక్యతకుప్రతీకగానిలుస్తుందని పేర్కొన్నారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సాగిన ఈ కార్యక్రమంలో వడ్డెర కుల బాంధవులతో పాటు అనంతపురం నగర ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పోలీసుల సహ కారంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు

- 45వ డివిజన్‌లో ఘనంగా ఉట్లమాను ఉత్సవాలు
- భక్తి, ఆనందాల సందడి.. ఉట్లమాను ఉత్సవాల నిర్వహణ
- వడ్డే మిత్ర బృందాన్ని అభినందించిన సిమెంట్ పోలన్న

జరగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.యువత పెద్ద సంఖ్యలో పాల్గొని మన సంస్కృతి, సంప్రదాయాలను నిల బెట్టడం అభినందనీయమని వడ్డెర మిత్ర బృందం పేర్కొంది. ఈ సందర్భంగా వడ్డే సిమెంట్ పోలన్న కమిటీ సభ్యులను అభినందిస్తూ, ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఉట్లమాను విశిష్టత :శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించే ఉట్లమాను ఉత్సవం భక్తి, ధైర్యం, సామూహిక ఐక్యతకు ప్రతీక. ఎత్తైన కంబంపై కట్టిన ముడుపులను అందుకోవడం ద్వారా భక్తులు తమ కోరికలు నెరవేరుతాయని విశ్వసిస్తారు. ఈ ఉత్సవం యువతలో ధైర్యసాహ సాలను పెంపొందించడంతో పాటు సంప్రదాయా లను కొనసాగించే గొప్ప ఆచారంగా నిలుస్తోంది.

# కాలభైరవ దేవాలయం వద్ద చలివేంద్రం ఏర్పాటు






ధర్మవరం అర్బన్ మార్చి 27 మనన్యూస్: పట్టణంలోని రేగాటిపల్లి రోడ్డు వద్ద ఉన్న కాలభైరవ దేవస్థానం వద్ద దాత కోటిరెడ్డి బాలిరెడ్డి చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు.వేసవి కాలమును దృష్టిలో ఉంచుకొని చలివేంద్రం ఏర్పాటు చేయడం నిజంగా అభినందించదగ్గ విషయమని, ఎంతోమందికి దాహార్తి తీరు తుందనిఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ప్రతి ఒక్కరూ దైవభక్తిని అలవర్చుకోవాలని, దైవాజ్ఞ లేనిదే ఏ కార్యము కూడా విజయం కాదు అని వారు స్పష్టం చేశారు. అనంతరం తీర్థప్రసాదాలతో ముగిసింది. ఆలయ కమిటీ అధ్యక్షులు దాతనుసన్మానం చేశారు. ఈ కార్యక్ర మంలో ఆలయ కమిటీ వారు పాల్గొన్నారు.

# ఘనంగా ఉదుగూరు శ్రీ కెంచమాంబదేవి ఆలయంలో శ్రీరామ నవమి వేడుకలు

- పట్టం పూజారప్ప సిద్దేశ్వర స్వామి



అమరాపురం,మార్చి 27,మనన్యూస్: అమరాపురం మండలం,ఉదుగూరు గ్రామంలో వెలసిన కుంచిటి వక్కలిగర సోమేన బ్లి గోత్రంనకు చెందిన వారి ఇంటి దేవత శ్రీ కెంచమాంభ దేవికి శు క్రవారం ప్రత్యేక విశేష పూజలు నిర్వ హించినట్లు దేవస్థానం పట్టం పూజారప్ప సిద్దేశ్వర స్వామి తెలిపారు. అదేవిధంగా శ్రీరామ నవమి వేడుకలు సందర్భంగా సీతారాములు చిత్ర పటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి,మహా మంగళ హారతినిచ్చి తీర్థ ప్రసాదం వితరణ గావించారు. భక్తులకు పెసర బ్యాళ్ళు, బెల్లం పానకం పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో ఈ ప్రాంత భక్తులే కాక, ఉమ్మడి అనంతపురము జిల్లా,కర్నాటక లోని వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## తమ్మడేహళ్లి శ్రీ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

– ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



**అమరాపురం,మార్చి 27,మనంన్యూస్:** అమరాపురం మండలం, పంచాయతీ కేంద్ర మైన తమ్మడేహళ్లి గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉదయం స్వామి వారికి వివిధ అభిషేకములు జరిపి,ప్రత్యేక అలంకరణ చేసి తమలపాకు పూజతో నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతి నిచ్చి,భక్తులకు తీర్థ ప్రసాదం వితరణ చేసారు.శ్రీ రామనవమి వేడుకల్లో భాగంగా శ్రీరాం చిత్రపటానికి ప్రత్యేకపూజలు జరిపించి పెసర బ్యాళ్ళు,బెల్లం పానకంను భక్తులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ధర్మకర్త ఎచ్. రామకృష్ణ రెడ్డి,దేవాలయం అభివృద్ధి కమిటి ప్రధాన కార్యదర్శి ఎన్.వి. హనుమంతరాయ,దేవాలయం గౌడరుసెట్టూరురెడ్డి,దొడ్డేగౌడ, తదితరులు ,కైవాడస్తులు,గ్రామస్తులు,ఈ ప్రాంతవాసులేకాక,కర్నాటకలోని వివిధ ప్రాంతాలకుచెందిన అన్నదమ్ములు,అక్కచెల్లెమ్మలు అధికసంఖ్యలోభక్తులు పాల్గొన్నారు.



## హైవేలో వేగ నియంత్రణకు డ్రమ్ముల ఏర్పాటు

ఎస్ ఐ సత్యనారాయణ




**చెన్నేకొత్తపల్లి మార్చి27 మనంన్యూస్** : మండల కేంద్రము జాతీయ రహదారి ప్రధాన కూడలిలో వాహనాలకు వేగ నియంత్రణ సూచికల డ్రమ్ములను రామగిరి సర్కిల్ సిఐ శ్రీధర్ సూచనలతో చెన్నేకొత్తపల్లి ఎస్ ఐ సత్య నారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. రేడియం స్టిక్కర్ల అతికించిన డ్రమ్ములను రోడ్డు ప్రమాదాలను నివారించడానికి, విద్యుత్ అవసరం లేకుండా అన్ని వాతావరణ పరిస్థితుల్లో ఈ డ్రమ్ములు సులభంగా కనిపిస్తాయి. డ్రైవర్లు ముందుగానే అడ్డంకులను గుర్తించి వేగాన్ని తగ్గించి, దిశ మార్చుకోవడం వంటిజాగ్రత్తలుతీసుకుంటారు.రోడ్డు ప్రమాదాలు జరగకుండా సురక్షితమైన రోడ్డు ప్రయాణాలను కల్పిస్తాయని ఎస్ఐ తెలిపారు.

## హ్యాపీ బర్తడే రాంచరణ్..

శాంతి థియేటర్‌లో అభిమానుల మధ్య వేడుకలు

**అనంతపురం, మార్చి 27 మనంన్యూస్** : గ్లోబల్ స్టార్ రాంచరణ్ పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం నగరంలోని శాంతి థియేటర్లో రాష్ట్ర అధ్యక్షులు భవాని రవికుమార్ సూచనల మేరకు వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాంచరణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఇమాం హుస్సేన్.. అభిమానుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. రానున్న రోజుల్లో రాంచరణ్ ఉన్నత స్థానానికి రావాలని, అదేవిధంగా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని, తండ్రి అడుగు జాడల్లో సేవా కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకుపోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సీనియర్ అభిమానులు చంద్రమౌళి, కాయగూరల లక్ష్మీప్రసాద్, షామీర్, జేకే రమేశ్, తేజ, వరుణ్, సాగర్, గోపాల్, నాగేంద్ర, శేషాద్రి ఆరిఫ్, చోటు, చంద్ర, అంజి, 3వ రోడ్డు జనసేన విశ్వ, సాయికృష్ణ, పవన్, వెంకీ, సాయి సంపత్, బాబు, రాము, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**ధర్మవరం మార్చి 27 మనంన్యూస్:** శ్రీరామనవమి పురస్కరించుకుని ధర్మవరం మండలం, గొట్లూరు గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామిఆలయంలో ప్రత్యేకపూజలుచేశారు. స్వామి వారిని దర్శించుకోవడానికి హాజరైన జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి ఆలయకమిటీ సభ్యులు, తెలుగుదేశం నాయకులు, బిజెపి నాయకులు స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆయనకు అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకుల ప్రకాష్‌రెడ్డి,తెలుగుదేశం నాయకులు శ్రీనివాసులు, బిజెపి మండల కన్వీనర్ చంద్ర, తదితరులు పాల్గొన్నారు.లి ధర్మవరం పట్టణంలోని రాంనగర్ నందు శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో





నిర్వహించిన శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకంమధుసూదన్‌రెడ్డిప్రత్యేకపూజ కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారిని సందర్శించారు. ఆలయ కమిటీ వారు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజారెడ్డి, రాజు, సుధాకర్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకుందాం

సిపిఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ

**నార్పల మార్చ్ 27 మనంన్యూస్** : మండలం పరిధిలోని బండ్లపల్లి గ్రామాన్ని సిపిఐ అగ్ర నాయకత్వం శుక్రవారం రోజు సందర్శించింది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం బండ్లపల్లి గ్రామంలో ప్రారంభించడం జరిగింది. ప్రస్తుత కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కాలరాస్తోందని, అందుకు పేదలకు ఉపాధి కల్పిస్తున్న ఈ పథకాన్ని కాపాడుకోవడానికి కూడా ఇక్కడి నుండే పోరాటాన్ని ప్రారంభిస్తామని సిపిఐ జాతీయకార్యదర్శి,మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్, జిల్లా అధ్యక్షులు పాలెం నారాయణ స్వామి పేర్కొన్నారు. 10,11,12 తేదీలలో బహిరంగ సభ, ర్యాలీ, ఉపాధి హామీ కూలీలతో, చిన్న సన్న రైతుల భాగస్వామ్యంతో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని



కాపాడుకుంటామని వారు వెల్లడించారు. బండ్లపల్లిలో పాత్రికేయుల సమావేశంలోవారు మాటాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ, గ్రామాల్లోని పేదలు, చిన్న సన్న , రైతుల ఉపాధికి గండి కొడుతుందని ఆరోపిం చారు. ఈ పథకం కాపాడుకోవడానికి ఏపీసిసి అధ్య క్షురాలు షర్మిలమ్మ కూడా పోరాటాన్ని సాగిస్తున్నారని వారు తెలిపారు. పథకం పేరు మార్చి ఈ పథకాన్ని కాలరాయడానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పూనుకుందని బడ్జెట్ కేటాయింపులు తగ్గించిందని విమర్శించారు. కార్యక్రమంలో మల్లికార్జున, రాజారెడ్డి, కేశవరెడ్డి, తలారి నారాయణస్వామి, రాజేష్ గౌడ్, నార్పల మండల కార్యదర్శి గంగాధర, సహాయ కార్యదర్శి చేపల రామాంజి, సూర్యనారాయణ, పెద్ద పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన ఉట్ల మాను పరుష వేడుకలు

**ధర్మవరం అర్బన్ మార్చి 27, మనంన్యూస్ :** మండల పరిధిలోని గొట్లూరు గ్రామంలో గల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా పుట్రమాను పరుషను గ్రామ పెద్దలు, భక్తాదులు, దాతల నడుమ అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. తొలుత ఆంజనేయ స్వామికు విశేష పూజలు, అర్చనలు, అభిషేకాలు అర్చకులు సత్యం స్వామి నిర్వహించారు. స్వామి వారినిఅలంకరించిన వైనం భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. తదుపరి ఆలయ ఆధ్వర్యంలో ఉట్లమాను పరిష వేడుకలు అందరినీ ఆకర్షితులను చేసింది. ఉట్లమాను ఎక్కడానికి ఎంతోమంది యువకులు ఉత్సాహతో ఎక్కుతూ, జారిపడుతూ





ఉన్న వైనంలో, అక్కడి భక్తాదులు జైశ్రీరామ్ అన్న నినాదాలతో ఉట్లమాను పరుష విజయవంతమయింది. వేల కొలది ప్రజలు ఈ గ్రామంలో చేరుకున్నారు. చేరుకున్న ప్రజలందరికీ తాగునీరు తగిన వసతులు కూడా గ్రామ పెద్దలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబుకు ఆలయ పెద్దలు, గ్రామ పెద్దలు ఘనంగా స్వాగతం పలికి,వారిపేరిటనప్రత్యేకపూజలను నిర్వహించారు.ఉట్లమాను పరుషజరుగుతున్న వైనం కూడా ముఖ్యఅతిథులు తిలకించి తమ సంతోషాన్ని ప్రకటించారు. ఈ ఉట్లమాను పరుషలో విజేతగా శివ శంకర్నుప్రకటించారు. అనంతరంఆ విజేతకు పది వేల రూపాయలునగదునుబహూకరించారు. తదుపరి అన్నదానకార్యక్రమానికిదాదాపు 2000 మందికి పైగా ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

# శ్రీశ్రీశ్రీ హనుమంతనాథ స్వామికి ఘన సన్మానం

– రాష్ట్ర కుంచిటి వక్కలిగర సాధికారత చైర్మన్ పాండురంగప్ప

**రొళ్ల,మార్చి 27,మనంన్యూస్:** కర్నాటకలోని తుమకూరు జిల్లా,కొరటగెరె తాలూకు, యలేరాంపుర కుంచిటిగర మహా సంస్థాన పిఠాది పతి డాక్టర్ శ్రీశ్రీశ్రీ హనుమంతనాథ స్వామీజికి రాష్ట్ర కుంచిటి వక్కలిగర సాధికారత చైర్మన్ వీఎం పాండురంగప్ప శాలువా కప్పి పూలహారం వేసి ఘనంగా సన్మానించారు. రొళ్ల మండలం,బిజి హళ్లి పంచాయతి కి చెందిన మల్లసంద్రం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన శ్రీరామ నవమి వేడుకల్లో భాగంగా స్వామి వారి రథోత్సవశీ కార్యక్రమానికి హనుమంతనాథ స్వామీజీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,మహా మంగళ హారతినిచ్చి భక్తులకు తీర్థ ప్రసాదం వినియోగించారు.శ్రీరామ నవమి సందర్భంగా భక్తులకు పెసరబ్యాళ్ళ, పానకం పంచి పెట్టారు.స్వామిజీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తి శ్రద్దలతో దైవ చింతనతో భగవంతుడికి సేవా చేయాలని స్వామిజీ తనదైన



శైలిలో భక్తి సందేశంఇచ్చారు.ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటి నిర్వాహకులు, నాయకులు, గ్రామస్తులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యురేకా సైన్స్ ఎక్స్ పో-26లో 'అనంత' విద్యార్థుల అద్వితీయ ప్రతిభ

▪ రాష్ట్రస్థాయిలో ద్వితీయ, తృతీయ స్థానాలకు ఎంపిక ▪ విద్యార్థులను అభినందించిన మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్



**అనంతపురం, మార్చి 27, మనంన్యూస్ :** జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన యురేకా సైన్స్ ఎక్స్ పో-2ట26 వినూత్న సైన్స్ ప్రయోగాల పోటీలలో అనంతపురం జిల్లా విద్యార్థులు అద్వితీయమైన ప్రతిభను కనబరిచారు. రాష్ట్రస్థాయిలో రెండు ద్వితీయ, ఒక తృతీయ బహుమతి గెలిచినట్లు జేవీవీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కె.చిత్తప్ప, కె.వీరరాజు వెల్లడించారు.పోటీలకు సంబంధించిన ఫలితాలను సంగమేశ్ నగర్ లోని స్థానిక జేవీవీ ఆఫీస్ నందు శుక్రవారం మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎం.గేయానంద్ ప్రకటించారు.అనంతరం ఆయన మాట్లా డుతూ.. 8, 9, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులలో సృజ నాత్మకతను పెంపొందించాలనే లక్ష్యంతో "పర్యావరణం-సుస్థిర అభివృద్ధి" "సైన్స్ అండ్ టెక్నాలజీ" "మూఢనమ్మకాలు-శాస్త్రీయ దృక్పథం" అనే మూడు అంశాలను ఇతివృత్తంగా పోటీలు నిర్వహించామన్నారు. తక్కువ ఖర్చుతో లేదా ఖర్చే లేకుండా ముగ్గురు విద్యార్థులు జట్టుగా ఏర్పడి సమాజానికి ఉపయోగపడే వినూత్న సైన్స్ ప్రయోగాలను తయారుచేసి వీడియో రూపంలో పంపించాలనే జేవీవీ పిలుపుతో విద్యార్థులు బాగా స్పందించినట్లు తెలిపారు. ప్రకటించిన ఫలితాలలో "పర్యావరణం సుస్థిర అభివృద్ధి"అనే అంశంపై రాష్ట్రస్థాయిలో ద్వితీయ, తృతీయ బహుమతులను మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం స్కూల్ గొల్లపల్లి విద్యార్థిని, విద్యార్థులు ఎం.బహుల్యా, ఎం.ఆహ్లాద, బి.క్షేత్ర కె.జస్వంత్ సాయి కె. రక్షిత్, డి.ఖలీద్ అమాన్‌లుగెలుపొందారనిఅన్నారు.మూఢన మ్మకాలు- శాస్త్రీయ దృక్పథం అనే అంశంపై రాష్ట్రస్థాయి ద్వితీయ బహుమతిలక్ష్మీకాన్సెప్ట్ స్కూల్ విద్యార్థినిలు శాంతి, తనీషాలు గెలుపొందా రన్నారు. రాష్ట్రంలో అత్యధికంగా అనంతపురం జిల్లా విద్యార్థులకె రాష్ట్రస్థాయి బహుమతులు వచ్చాయని త్వరలో విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్స్ అంద జేస్తామని వారు ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్రస్థాయిలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు మాజీ ఎమ్మెల్సీ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జేవీవీ రాష్ట్ర ఆడిట్ కమిటి కన్వీనర్ సాకే భాస్కర్, జిల్లా కోశాధికారి ఎస్.మహమ్మద్ జిలాన్,జిల్లా నాయకులు ఎస్.తిరుపాల్, కె.ప్రసాద్ రెడ్డి ఎం.రామిరెడ్డి, ఎ.ప్రసాద్, సోమశేఖర్ నాయక్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# కన్నుల పండువగా మల్లసంద్రలో శ్రీ రామ జాతర మహోత్సవం

– ముఖ్య అతిథిగా శ్రీశ్రీశ్రీ హనుమంతనాథ స్వామి



**రొళ్ల,మార్చి 27,మనంన్యూస్:** రొళ్ల మండలం,బిజి హళ్లి పంచాయతీ మల్ల సంద్ర గ్రామంలోశుక్రవారం శ్రీరామజాతరమహోత్సవంను కన్నుల పండువగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కర్నాటక లోని తుమకూరు జిల్లా,కొరటగెర తాలూకు యలేరాంపుర కుంచిటిగర మహా సంస్థాన పిఠాదిపతి శ్రీశ్రీశ్రీ డాక్టర్ హనుమంతనాథ స్వామీ హాజరయ్యారు. గ్రామ మహిళలు కుంభ కళశలతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా స్వామి శ్రీరామదేవాలయంలో స్వామివారికి స్వయాన పూజచేసి మహా మంగళ హారతి నిచ్చారు.అనంతరం స్వామి భక్తులనిద్దేశించి భక్తి సందేశం ఇస్తూ శ్రీరాముడి సేవలను స్పష్టంగా వివరించారు.అనంతరం గ్రామస్తులు, శ్రీరామ దేవాలయం కమిటినిర్వాహకులు కలసిస్వామికి శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.భక్తులకు పెసర బ్యాళ్ళు,పానకంతోపాటుఅన్నదానం నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో టిడిపి,వైసిపి,కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు, మండలంలోనివివిధగ్రామాలనుండిఅధికసంఖ్యలోభక్తులు,ప్రజలు పాల్గొన్నారు.



# అమరాపురంలో అత్యంత వైభవపేతంగా శ్రీ రామ నవమి వేడుకలు

భారీ ఎత్తున భక్తులకు పానకం మజ్జిగ పెసర బ్యాళ్ళు అన్న ప్రసాదం



**అమరాపురం,మార్చి 27,మనంన్యూస్:** మండల కేంద్రమైన అమరాపురం పట్టణంలోని తమ్మడే పల్లి రోడ్డులోగల శ్రీ వరసిద్ధి వినాయక సంఘం ప్రాంగణంలో హిందూ మహా గణపతి యూత్స్ ఆధ్వర్యంలో శ్రీ రామ నవమి వేడుకలను శుక్రవారం అత్యంత వైభవపేతంగా నిర్వహిం చారు. ఉదయం శ్రీరామ విగ్రహం నకు ప్రత్యేక అలంకరణ చేసి,మహా మంగళ హారతినిచ్చి, భక్తులకు తీర్థ ప్రసాదం వితరణ చేసారు. అనంతరం ఉదయం నుంచి సాయంత్రం వరకు భారీ ఎత్తున భక్తులకు బెల్లం పానకం, మజ్జిగ, పెసరబ్యాళ్ళు అన్నప్రసాదంచేపట్టారు. మండలం లోనే దక్కడ కూడా లేని విదంగా హిందూ మహా గణపతి యూత్స్ ఆధ్వర్యంలో శ్రీరామ నవమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడం విశేషం.ఈ కార్యక్రమంలో అమరాపురం పట్టణ వాసులే కాక మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు,అధిక సంఖ్యలో మహిళలు, హిందూ యూత్స్ తదితరులు పాల్గొన్నారు.



# బాధ్యతాయుత నీటి నిర్వహణ..

అనంత జిల్లాలో నీటి లభ్యతను బలోపేతం చేస్తున్న అల్ట్రాటెక్



**అనంతపురం, మార్చి 27 మనంన్యూస్ :** అనంతపురం జిల్లాలో ఉన్న అల్ట్రాటెక్ ఇం టిగ్రేటెడ్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ అయిన ఆంధ్రప్రదేశ్ సిమెంట్ వర్క్స్, ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా బాధ్యతాయుత నీటి నిర్వహణపై తన నిబద్ధతను పునరుద్ఘాటించిందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. సమర్థవంతమైన నీటి నిర్వహణ పద్ధతులు, పాలన వ్యవస్థలను అమలు చేస్తూ, ఈ యూనిట్ తన ప్రాంగణంలోనే కాకుండా, పనిచేస్తున్న కమ్యూనిటీల్లో కూడా నీటి సేకరణ, వినియోగ తగ్గింపు, పునర్వినియోగం మరియు రీసైక్లింగ్‌పై చురుకైన చర్యలు తీసుకుం టోంది. ఈ యూనిట్ యొక్క వాటర్‌షెడ్ ప్రాజెక్ట్ ప్రారంభమైనప్పటి నుండి గణనీయమైన పురో గతిని నమోదు చేసింది. 2025లో, ఆంధ్రప్రదేశ్ సిమెంట్ వర్క్స్ 5.5 లక్షల క్యూబిక్ మీటర్లకు పైగా నీటిని సేకరించి, భూగర్భ జలాల పునరుజ్జీవనానికి తోడ్పడింది. ప్రాజెక్ట్ ఆరంభం నుండి ఇప్పటివరకు సంచితంగా 22 లక్షల క్యూబిక్ మీటర్లకు పైగా నీటిని సేకరించి, భూగర్భ జలాల స్థాయిని మెరుగుపరిచింది.ఈ ప్రయత్నాలలో భాగంగా, ఈ విభా గం తన కార్యకలాపాలు కొనసాగించే ప్రాంతాల్లో (మార్చి 31, 2025 నాటికి) మొత్తం 13 చెక్‌డ్యామ్‌లు, నీటి ట్యాంకులు మరియు మునిగిన చెరువులనిర్మాణాలనుపూర్తిచేసింది;అదే సమయం లో,ఈ కార్యక్రమాల ద్వారా 3,600 మందికి పైగా రైతులు లబ్ధి పొందారు. ఎఫ్‌వై 25నుండి ఉప యోగించిన మొత్తం డేటా ఆడిట్ చేయబడింది. 2025 క్యాలెండర్ సంవత్సరానికిసంబంధించినడేటా ఆడి ట్ చేయబడలేదని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

# సీతారాముల కళ్యాణోత్సవం వెన్నపూస కుటుంబం



**అనంతపురం, మార్చి 27 మనంన్యూస్ :** శ్రీరామనవమి సందర్భంగా శుక్రవారం నగరంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ఏర్పాటు చేసిన శ్రీ సీతారాముల కళ్యాణ మీహూత్సవ కార్యక్రమంలో వైసీపీ పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్రారెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి కళ్యాణోత్సవం జరిపించారు. ఈ సందర్భంగా శ్రీరామచంద్రుడు, అమ్మవార్ల ఆశీస్సులు ప్రజలపై ఉండాలని వెన్నపూస రవీంద్రారెడ్డి ఆకాంక్షించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు భోజనం వడ్డించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు విరివిగా పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



**గుడిబండ మార్చి 27 మనంన్యూస్ :** శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని గుడిబండ మండల కేంద్రంలోని శ్రీ వాల్మీకి విగ్రహం ముందు శుక్రవారం వాల్మీకి కులస్తులు శ్రీరామనవమి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లపు పానకాలను, పెసర బ్యాళ్లు పప్పులను భక్తులకు అందజేశారు. శ్రీరాముని ప్రతిమకు పూజలు నిర్వహించారు. హరే రామ హరే కృష్ణ రామ రామ హరే హరే అని నినాదాలు చేసుకుంటూ స్మరించారు. ఇదివరలోనే వాల్మీకి విగ్రహం ఏర్పాటు చేయడంతో శ్రీరామనవమి వేడుకలను కూడా నూతనంగా ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు కూడా హాజరయ్యారు. వాల్మీకి ఒక సంఘం పెద్దలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీరామనవమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

# శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో శ్రీరామనవమి వేడుకలు

**ధర్మవరం అర్బన్ మార్చ్ 27 మనంన్యూస్ :** శ్రీరాముని హిందువులు అందరూ ఆదర్శంగా తీసుకొని వారి బాటలో నడవాలని శిరిడి సాయి సేవా సమితిఅధ్యక్షులుసూర్యప్రకాష్ తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీరామనవమి వేడుకలు పుట్టపర్తి రోడ్, సాయి నగర్ లో గల బాబా ఆలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామదండు కమిటీ ఆధ్వర్యంలో దాదాపు 150 మంది హిందువులు 108 సార్లు మంత్రాన్ని జపిస్తూ భజనతో కూడిన వైనం విశేషంగా భక్తాదులను ఆకట్టుకుంది. తదుపరి హనుమాన్ చాలీసా ను, శ్రీరామ దండు యొక్క ప్రాధాన్యతను భక్తాదులకు తెలియజేశారు. తదుపరి శిరిడి సాయిబాబా విగ్రహాన్ని పట్టణ పురవీధులలో ఊరేగించారు. అంతకు మునుపు బాబాఆలయంలో ఉన్న ఆంజనేయ స్వామికి శ్రీరామనవమి పండుగ సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. విశేష పూల అలంకరణ, తమలపాకు అలంకరణలు స్వామి వారు భక్తాదులకు దర్శనమిచ్చారు.ఈకార్యక్రమంలో శ్రీరామదండుకమిటీ సభ్యులతో పాటు షిరిడి సాయి సేవా సమితి అధ్యక్షులు సూర్యప్రకాష్, ఉపాధ్యక్షులు రాంప్రసాద్, కోశాధికారి శ్రీనివాసులు, కార్యదర్శి కృష్ణమూర్తి, సహకార దర్శి పూజారి రామాంజనేయులు, వాలంటీర్లు, భక్తాదులు పాల్గొన్నారు.





## నేడు హిందూపురంలో "స్వచ్ఛ ఆంధ్ర -- స్వర్ణ ఆంధ్ర" కార్యక్రమం



**హిందూపురం మార్చి 27 మనంన్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "స్వచ్ఛ ఆంధ్ర -- స్వర్ణ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా "వ్యర్థ రహిత సంస్థలు (వ్యర్థ రహిత సంస్థలు)" అనే థీమ్‌తో రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతోంది. ఈ నేపథ్యంలో హిందూపురం పురపాలక సంఘం ఆధ్వర్యంలో రేపు (శనివారం) మార్చి 28న ఉదయం 6:30 గంటలకు ఎం.జి.ఎం స్కూల్ గ్రౌండ్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీ శ్యామ్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యంగా ఉందని తెలిపారు. ఇందులో భాగంగా " గ్రీన్ హిందూపూర్" కార్యక్రమం మరియు సైకిల్ ర్యాలీ నిర్వహించనున్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, వ్యర్థాలను వేరు చేయడం, శుభ్రతను కాపాడుకోవడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. కాబట్టి పట్టణ ప్రజలు, విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థలు, వివిధ ఎన్జీవోలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హిందూపురం పురపాలక సంఘం కమీషనర్ కోరారు.

## గుత్తి కోట శ్రీ రామస్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుత్తి మార్చి 27 మనంన్యూస్ :** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని గుత్తి పట్టణంలోని గుత్తి కోట శ్రీ రామస్వామి దేవాలయం నందు శుక్రవారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం, తనయుడు గుత్తి, పామిడి ఇంచార్జ్ యువనేత గుమ్మనూరు ఈశ్వర్,రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కి గుత్తి కోట రామస్వామి ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికి పలికి పూలమాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి తదుపరి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుత్తి కోట రామస్వామి ఆలయ కమిటీ సభ్యులు మరియు గుత్తి పట్టణ మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు స్వామివారి కల్యాణంలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## సీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి

**కదిరి రూరల్ మార్చి 27 మనం న్యూస్:**



శ్రీరామ నవమి పండుగను పురస్కరించు కొని కదిరి పట్టణం మారుతీ నగర్ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం నందు ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణోత్సవం కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సతీమణి కందికుంట నారాయణమ్మ ట్రస్ట్ చైర్మన్ కందికుంట యశోదా దేవి ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి స్వామివారినీ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు అనంతరం ఆమెకు ఆలయ అర్చకులుస్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## మండల వ్యాప్తంగా శ్రీరామనవమి వేడుకలు



**అమడగూరు మార్చి 27 మనంన్యూస్:** మండల పరిధిలోని శ్రీరామనవమి సందర్భంగా దేవాలయాల్లో ఘనంగా పూజలు మండల పరిధిలోని శుక్రవారం నాడు పండుగ సందర్భంగా ఏ కొత్తపల్లి బొబ్బిలి కోట శ్రీ కోదండ రామాలయంలో శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ చౌడేశ్వరి దేవాలయంలో శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో అదేవిధంగా జెకెపల్లి శ్రీరామ దేవాలయం పిచలికొండ వీరాంజనేయ స్వామిదేవాలయంలో పంచముఖఆంజనేయస్వామి తుమ్మల గ్రామం పూలు కుంట పల్లి. గ్రామం లోకోజ్ పల్లి మహమ్మ దాబాద్. ఆంజనేయ స్వామి నిలువురాతపల్లి గ్రామంలో దేవాలయంలో పండుగ వాతావరణం లో భక్తాదులు వేలాదిమందిగా తరలివచ్చి స్వాములు వారికి కాయ కర్పూరాలు సమర్పించారు అనంతరం ఆయా దేవాలయాల్లో పానకాలు పెసిరి బ్యాలు ప్రసాదాలు ఆలయాలకు విచ్చేసిన భక్తాదులకు భక్తాదులు పంచిపెట్టారు ఆలయ ధర్మకర్తలు అన్నదాన కార్యక్రమములు నిర్వహించారు పూజారులు స్వాములు వారికి అభిషేకాలు నిర్వహించి నూతన వస్త్రాలు ధరించి వివిధ రకాల పూలమాలలతో ప్రత్యేక అలంకరణ కార్యక్రమం నిర్వహించాతో వివిధ దేవాలయాలకుమండలం లోని భక్తాదులు వేలాది సంఖ్యలో పాల్గొన్నారు.

## మోతుకపల్లిలో శ్రీరామనవమి వేడుకలు... సీతారాముల కళ్యాణం, ఘనంగా పల్లకిలో ఊరేగింపు



**హిందూపురం (మనంన్యూస్) మార్చి 27:** హిందూపురం నియోజకవర్గం మోతుకపల్లి గ్రామంలో శ్రీరామనవమి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగాయి. లోక కల్యాణం కోసం వెలసిన శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామ వీధుల్లో నిర్వహించిన రాములవారి ఊరేగింపు భక్తుల కోలాహలం మధ్య కన్నుల పండువగా సాగింది. ఉదయం ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించిన అనంతరం, మధ్యాహ్నం సీతారాముల కల్యాణాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు. అనంతరం సాయంత్రం అలంకరించిన పల్లకిలో శ్రీ సీతారామ లక్ష్మణ సమేతుడైన రామయ్య తండ్రి గ్రామ పురవీధుల్లో ఊరేగారు. భక్తులు అడుగడుగునా నీరాజనాలు పడుతూ, 'జై శ్రీరామ్' అంటూ చేసిన



నామస్మరణతో మోత్కుపల్లి మారుమోగింది.

**ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు:** ఊరేగింపులో భాగంగా ఏర్పాటు చేసిన బ్యాండ్ మేళాలు, డ్యాన్సులు, భజన బృందాల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలకు , నాయకులకు, రాష్ట్ర రోడ్డు మరియు భవనాల కార్పొరేషన్ డైరెక్టర్ – హిందూపురం మున్సిపాలిటీ మోత్కుపల్లి టిడిపి నాయకుడు, చంద్రమౌళి యాదవ్ కు,టిడిపి నాయకుడు ఆనందప్ప, డీలర్, రామకృష్ణ, గోవిందరాజులు, పెద్దలకు శాలవాలతో సన్మానించి,తీర్థప్రసాదాలు అందజేశారు, మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు తగిన భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## రామాలయంకు రూ.30 వేల విరాళం

కదిరి రూరల్ మార్చి 27 మనం న్యూస్ కదిరి మున్సిపాలిటీ పరిధిలోని పిల్లవంక కాలనీలో ఉన్న రామాలయం దేవాలయానికి నల్లచెరువు మండల కేంద్రానికి చెందిన బెంగళూరు రియల్ ఎస్టేట్ బిల్డర్ పాలెం సుధాకర్ కూటమి నాయకులతో 30 వేలు విరాళం అందజేసినట్లు ఆయన తెలిపారు ఈ డబ్బుతో రామాలయం దేవాలయానికి రంగులు కొనుగోలు చేసి ఆ కాలనీ యువకులకు అందజేసినట్లు కూటమి నాయకులు సిద్దు తెలిపారు.



## మానవాళికి ఆదర్శ ప్రాయుడు శ్రీరాముడు

**-దక్షిణ భారతదేశంలోనే ప్రసిద్ధిగాంచిన కోదండ రామ సీత లక్ష్మణ విగ్రహాలు**
**-భక్తిశ్రద్ధలతో నియమ నిష్టితో ఘనంగా నవమి వేడుకలు**
**-కుందుర్పిలో ఘనంగా గ్రామోత్సవం.**
**-స్వామివారిని దర్శించడానికి పోటెత్తిన భక్తులు**
**-కుందుర్పమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు**



**కుందుర్పి, మార్చి, 27, మనం న్యూస్ :** సమాజంలో మాట తప్పని నైజం మడమ తిప్పని ధైర్యం ప్రదర్శించిన శ్రీరాముడే, మానవాళికి ఆదర్శప్రాయుడు శ్రీరాముడే కోదండరాముడు అని ఆలయ ధర్మకర్త, ఆలూరి, సత్యనారాయణ శాస్త్రి పేర్కొన్నారు. శుక్రవారం శ్రీరామ పర్వదినం సందర్భంగా మండల కేంద్రమైన కుందుర్పిలో స్థానిక కోదండ రామస్వామి ఆలయంలో నవమి పర్వదిన వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. దక్షిణ భారతదేశంలోనే ప్రసిద్ధిగాంచిన సీతా సమేత కోదండ రాముడు ,లక్ష్మణ పంచలోహ విగ్రహాలకు అర్చకులు సుబ్రహ్మణ్యం నూతన వస్త్రం ధరించి, నగలు అలంకరణ చేశారు. స్వామివారికి అర్చకులు ఆధ్వర్యంలో మూలవిరాట్ విగ్రహాలకు మంత్రోచ్ఛరణ నడుమ విశేష పూజలు చేశారు. అనంతరం ట్రాక్టర్ వాహనం పైన సీత కోదండ రామా లక్ష్మణ విగ్రహాలను అదిష్టంపజేసి పచ్చటి తోరణాలతో సుందరంగా అలంకరించారు. ఆలయం నుంచి తప్పట్ల వుర్రాల మోదుతో స్థానిక రామస్వామి ఆలయం నుంచి శెమి వృక్షం వరకు గ్రామోత్సవం అత్యంత ఘనంగా చేపట్టారు. అంతకు ముందు ఆలయంలో మామిడి అరటి పచ్చటి తోరణాలతో సుందరంగా అలంకరించారు. స్వామివారిని దర్శించు కోవడానికి భక్తులు పోటెత్తారు. గ్రామంలో పలు ఆలయాల్లో నవమి వేడుకలను భక్తాదులు భక్తిశ్రద్ధలతో నియమనిష్ఠితో చేపట్టడం విశేషం. కుందుర్పి గ్రామ దేవత కుందుర్పమ్మ ఆలయంలో భక్తుడు విశేష పూజలను చేపట్టారు. స్వామివారిని భక్తులు అనుగ్రహం పొంది తమను చల్లగా దీవించాలని శరణుని వేడుకున్నారు. అనంతరం భక్తాదులకు తీర్థప్రసాదాలు పెసర బ్యాళ్ళ పానకం మజ్జిగ తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు.పలు చోట్ల అన్నదానం కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, మారుతీశ్వరి, ధర్మకర్త ,పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చలి వేంద్రం ప్రారంభం

**అమడగూరు మార్చి 27 మనం న్యూస్ :** మండలం గాజులపల్లి గ్రామంలో ఉన్న శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం నిర్వాహకురాలు అరుణ జ్యోతి గత ఐదు సంవత్సరాలుగా చలివేంద్రం ఏర్పాటు చేశారు అదేవిధంగా ఈ సంవత్సరం ఆశ్రమం ముందర రోడ్డున వెళ్లే వారికోసం అలాగే గొర్రెలు కాచే వారి కోసం, కూలి పని వెళ్లే వారికోసం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ఈ సంవత్సరం మండల.ఎస్ఐ గోపాల్ కృష్ణ.వారి బృందంతో ప్రారంభం చేయించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఆశ్రమ నిర్వాహకురాలు అరుణ జ్యోతి ధన్యవాదాలు తెలియజేశారు.







## ఘనంగా హీరో రామ్ చరణ్ బర్త్ డే సంబరాలు

**హిందూపురం (మనం న్యూస్) మార్చి 27:** అఖిల భారత చిరంజీవి యువత వ్యవస్థాపకులు శ్రీ రవణం స్వామి నాయుడు ఆదేశాల మేరకు, అలాగే మెగా యూత్ ఫోర్స్ జాతీయ కన్వీనర్ శ్రీ ఏడిద బాబి సూచనల మేరకు, హిందూపురం మెగా యూత్ ఫోర్స్ చక్రవర్తి (చక్రి) ఆధ్వర్యంలో మెగా పవర్ స్టార్ కొణిదెల రామ్ చరణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా అభిమానులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని సంబరాలు నిర్వహించారు. కేక్ కట్ చేయడం, పటాకులు కాల్చడం, నినాదాలతో హిందూపురం పట్టణం మార్మోగిపోయింది.రామ్ చరణ్ సినీ ప్రయాణం, ఆయన సాధించిన విజయాలు, యువతకు ఆయన ఇచ్చే స్ఫూర్తి గురించి నాయకులు ప్రసంగించారు. అదేవిధంగా, సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ అన్నదానం వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. సమాజ సేవలో మెగా కుటుంబం చూపిస్తున్న దారిని అనుసరిస్తూ, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని మెగా యూత్ ఫోర్స్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అభిమానులు, మెగా ఫ్యాన్స్, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మొత్తం మీద, రామ్ చరణ్ జన్మదిన వేడుకలు హిందూపురంలో అంగరంగ వైభవంగా, ఉత్సాహభరితంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మంజునాథ్, విజయ్,రాజు, వెంకటేష్, సుధాకర్,శంకర్, అంజి, పృథ్వి రాజు, అది,నవీన్,నాసిర్, నాగేంద్ర,రాఘవేంద్ర హనుమంతురాయప్ప, నాగప్ప, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## తలుపులలో అన్నదాన కార్యక్రమం



**కదిరిరూరల్ మార్చి 27 మనంన్యూస్:** తలుపుల మండల కేంద్రంలోని కుమ్మరిపేట నందు ముస్లింల ఆధ్వర్యంలో శ్రీరామ నవమి పండుగను ఘనంగా నిర్వహించారు. శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకొని బెంగుళూరులో ఉద్యోగరీత్యా ఉంటున్న కుమ్మరి పేటకు చెందిన స్వర్గీయ టీచర్ మదార్ సాబ్ కుమారుడు మహమ్మద్ రఫీ శుక్రవారం కుమ్మరిపేట రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్థానికులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆనాది నుండి వీరి కుటుంబం శ్రీరాముల వారిని పూజిస్తూ వస్తున్నారు . అన్ని మతాలు ఒకటేనన్న భావనతో వీరి పూర్వీకుల నుండి రామాలయం అభివృద్ధికి స్థానికులకు సహకరిస్తూ వచ్చారు. గతంలో రాముల గుడిలో వీరీ పెద్దలే మొదటి దీపారాధన చేసేవారని పెద్దలు చెబుతుండేవారు . వీరి కుటుంబం రామాలయం దగ్గరలోనే నివాసం ఉంటుండడంతో పాటు రామాలయంలో ఏ కార్యక్రమం జరిగిన వీరు సహకరిస్తూ వస్తున్నారు. రామాలయం నిర్మాణం సమయంలో మహమ్మద్ రఫీ వారి తండ్రి స్వర్గీయ మదర్సాబ్ సైతం చేయూతనిచ్చి నిర్మాణ పనులలో భాగస్వామ్యం అయ్యారు. రెండు రోజుల క్రితమే తలుపుల కుమ్మరిపేటకు చేరుకుని ఆలయ పరిసరాలను శుభ్రం చేయించి శుక్రవారం నాడు పండుగను పురస్కరించుకొని రామాలయంలో ప్రత్యేక పూజలుజరిపి స్థానికులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానికులు మొహమ్మద్ రఫీ ని శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు.

## న్యాయవాదుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

**కదిరి రూరల్ మార్చి 27 మనం న్యూస్ :** కదిరి న్యాయవాదుల సంఘం నూత నంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుక్రవారం నాయకులు వారికి శాలువా కప్పి పూలహారలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీజేపీ జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ న్యాయవాదులు సమాజానికి న్యాయం అందించడంలో కీలక పాత్ర పోషిస్తారని కొనియాడారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సంఘం అధ్యక్షుడు లింగాల



లోకేశ్వర్ రెడ్డి ఉపాధ్యక్షులు వరప్రసాద్ ,ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి లు మాట్లాడుతూ తమ విధులను నిష్పక్షపాతంగా, సమర్థవంతంగా నిర్వహించి న్యాయవ్యవస్థకు మరింత గౌరవం తీసుకు వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. , తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని, న్యాయవాదుల సంక్షేమం కోసం న్యాయ సేవల మెరుగుదలకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన కదిరి నియోజకవర్గం ఇంచార్జ్ భైరవ ప్రసాద్, బిజెపి నాయకులు సుదర్శన్, రవీందర్ నాయుడు, నాగరాజు, దశరథ న్యాయవాది నాగేందర్ రెడ్డి, డిఎల్ ఆంజనేయులు, రవిచంద్ర రెడ్డి, మైను ద్దిన్ హరి నాయక్, శ్రీనివాస నాయక్ లక్ష్మీపతి రెడ్డి, నాయుడు,మోహన్ రెడ్డి,ఈశ్వర్ రెడ్డి,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామ నవమి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న పూల శ్రీనివాసుల రెడ్డి



**నల్లచెరువు మార్చి 27 మనం న్యూస్ :** మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న సీతారాముల ఆలయంలో శ్రీ రామ నవమి సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాసుల రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికి రూ. 50వేలు ఆర్థిక విరాళం అందజేశారు.ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు పూల మాలలు వేసి దృశ్శాలువుల కప్పి ఘనంగా సన్మానించారు.వారు మాట్లాడుతూ శ్రీ రామ నవమి పురస్కరించుకొని సీతారాముల వారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు.కార్యక్రమంలో నాయకులు దశరథనాయుడు, శ్రీధర్ రెడ్డి,ఉత్తన్న,పెద్ద మౌలాలి,బాబు రెడ్డి,రామాంజీ,హనుమంతురెడ్డి,ఎల్లా రెడ్డి, సోముశేఖర్ రెడ్డి, దొడ్డప్ప,శ్రీనివాసులు,వెంకటరమణ రెడ్డి,ఎర్రబాబు, అంజినప్ప, రమణ, నవాజ్, రఫీ,రామాంజీ,పోలీస్ రెడ్డప్ప,తదితర నాయకులు,భక్తులు పాల్గొన్నారు.

## వేసవిలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి : ఎంపీడీవో పోలప్ప

**కదిరి రూరల్ మార్చి 27 మనం న్యూస్ :** కదిరి రూరల్ మండల పరిధిలోని ప్రజలందరూ వేసవి కాలంలో తగిన జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఎంపీడీవో పోలప్ప తెలిపారు వేసవికాలం సమీపిస్తుండడం తో వడదెబ్బ తగిలి అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని దీనికోసం ప్రజలు తగిన సమయంలో పనులు చూసుకుని చల్లని ప్రదేశాలలో ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు వేసవి కాలంలో అధిక మోతాదులో నీరు మజ్జిగ తాగడం వల్ల వడదెబ్బ ఇతర జబ్బులను నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు గ్రామాలలో ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని నీటిని వృధా చేయకుండా అరికట్టాలన్నారు.

## ఉచితంగా ఎలక్ట్రికల్, సెల్‌ఫోన్ మరమ్మతులపై శిక్షణ

**- ఎంపీడీవో అశోక్ కుమార్ రెడ్డి**



**నల్లచెరువు, మార్చి 27 (మనన్యూస్):** నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోని స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (రూడ్‌సెట్) ద్వారా ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్, సెల్‌ఫోన్ రిపేరింగ్ వంటి కోర్సుల్లో ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు మండల ఎంపీడీవో అశోక్ కుమార్ రెడ్డి తెలిపారు.శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులు ఏప్రిల్ 2 నుంచి మే 1 వరకు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు ఈ అవకాశం అందుబాటులో ఉందన్నారు. అభ్యర్థుల వయస్సు 19 నుంచి 50 సంవత్సరాల మధ్య ఉండాలని, శిక్షణతో పాటు భోజనం, వసతి పూర్తిగా ఉచితంగా కల్పిస్తామని తెలిపారు.మరిన్ని వివరాలకు 9492583484, 9618876060 నంబర్లను సంప్రదించాలని ఎంపీడీవో అశోక్ కుమార్ రెడ్డి కోరారు.

## శ్రీరామనవమిపండుగ సందర్భంగా వాడ వాడల భక్తాదులకు పానకం, వడపప్పు పంపిణీ

**హిందూపురం (మనం న్యూస్) మార్చి 27:** హిందూపురం రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణ పరిధిలోని సబ్ రిజిస్టర్ ఆఫీస్ ఎదురుగా వ్యాపార సభ్యుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పానకం, పెసరపప్పు పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు ఎక్స్ కౌన్సిలర్ ఆసిఫ్ , సూర్య నారాయణ, అశ్వత్థ,రియల్ ఎస్టేట్ వ్యాపార సభ్యులు పాల్గొన్నారు.అదేవిధంగా పట్టణంలోని పెనుగొండ రోడ్డు ఓల్డ్ శ్రీరామ్ చిట్స్ ఎస్ ఎల్ వి బిల్డింగ్లో గల వ్యాపార సముదాయ భవనంలోని వ్యాపారస్తులు సంయుక్తంగా పానకం పెసర బ్యాడలు భక్తాదులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ షాప్ యజమాని సూర్యనారాయణ, సుదేన ఆగ్రో ఫార్మ్స్ డైరెక్టర్ సిపి సాయి ప్రజీత్, కృపాకర రెడ్డి, నామాల రవి, లక్ష్మీనారాయణ, బదరి, శ్రీనివాసరెడ్డి, నరసింహులు, డాక్టర్ సీతారామరెడ్డి, లక్ష్మీకాంత్ ,మనీ పెట్రోల్ బంక్ శివన్న, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.ఇక పరిగి మండలం కాలువపల్లి గ్రామము సమీపాన జయమంగళి నది ఒడ్డున బ్రిడ్జ్ వద్ద శ్రీశ్రీశ్రీనిజానంద అశ్వర్ధార్యుల స్వాముల అచల ఆశ్రమము సభ్యుల ఆధ్వర్యంలో శ్రీరామ నవమి శుభ సందర్భముగా పానకము – పెసరబ్యాళ్ళు శ్రీశ్రీశ్రీభోదానందతిప్పయ్యార్య స్వాముల వారి శిష్యబృందంచే బాటసారులకు పానకం పెసర బ్యాళ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో విప్పన్నస్వామి, రాజు గోపాల్ స్వామి – అంజనమ్మ, సజ్జప్ప, పావన్న, వెంకటరమణ,వెంకటేశప్ప, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు. నాలుగో వార్డ్ త్యాగరానగర్ లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయం నందు శ్రీరామనవమి పండుగ సందర్భంగా పానకం, పెసర బ్యాళ్లు, మజ్జిగ పంపిణీ కార్యక్రమములో మైనార్టీ నాయకులు సమీయుల్లా, ఖలీం తదితరులు పాల్గొన్నారు. ఇక పట్టణంలో మేలాపురం క్రాస్ వద్ద జై హనుమాన్ కార్ స్టాండ్ ఫోర్ వీలర్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏ ఐ టి యు సి అనుబంధం ఆధ్వర్యంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా పెసర బ్యాలు,పానకం పంపిణీ చేశారు.



## జక్కలచెరువులో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణం

### - ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం హాజరు



**గుత్తి మార్చి 27 (మనం న్యూస్ ):** గుత్తి మండలం జక్కలచెరువు గ్రామం నందు శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంతకల్ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం, ఆయన తనయుడు యువనేత గుత్తి, పామిడి టిడిపి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్, కార్మిక శాఖ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్, గుంతకల్లు జనసేన పార్టీ సమన్వయకర్త మణికంఠ హాజరవడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ శుక్రవారం శ్రీరామనవమి సందర్భంగా ముందుగా నియోజకవర్గ ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు అని తెలుపుతూ రామున్ని చూసి ఆయన ఆ కాలంలో పరిపాలన ఎలా సాగించారు తండ్రి మాటను ఎలా గౌరవించారు రాజ్యాన్ని ఎలా పాలించారనేది నేటి తరం యువకులు నేర్చుకోవాలని రామాయణం మనకు ఎంతో నేర్పిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలిపారు. అదేవిధంగా కేంద్రంలో నరేంద్ర మోడీ అదే విధంగా రాష్ట్రంలో మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో గుత్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కలచెరువు ప్రతాప్, టిడిపి నాయకులు తొండపాడు మద్దిలేటి, కె ఊబిచెర్ల రామచంద్ర, అనగాని దొడ్డి తిమ్మప్ప,మాజీ వన్నే దొడ్డి మాజీ సర్పంచ్ నారాయణస్వామి,చికెన్ సీనా, జక్కలచెరువు గోవిందు, గుత్తి మండల, పట్టణ కూటమి నాయకులు కార్యకర్తలు, జక్కల చెరువు గ్రామ ప్రజలు భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టిడిపికి వడ్డెర్ల రుణపడి ఉంటాం

**- టిడిపి జిల్లా అధికార ప్రతినిధి వల్లెపు సోమశేఖర్**



**కదిరి రూరల్ మార్చి 27 మనంన్యూస్:** వడ్డెర్లకు క్వారీ లలో 50 శాతం రాయితీ ప్రకటించడంపై వడ్డెర్లు తెలుగుదేశం పార్టీకి సీఎం చంద్రబాబు నాయుడు కు రుణపడి ఉంటామని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి వల్లెపు సోమశేఖర్ తెలిపారు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి , రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో వడ్డెర్లకి ఇచ్చిన హామీ మేరకు క్యాబినెట్ సమావేశం లో మంత్రి నారా లోకేష్ వడ్డెర్లకు న్యాయం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ముందు యువ గళం పేరుతో పాదయాత్ర చేశారు. పాదయాత్రలో రాష్ట్రవ్యాప్తంగా వడ్డెర్లు క్వారీల్లో వడ్డెరలకు రిజర్వేషన్ కల్పించాలని క్వారీల్లో సీనరేస్ చార్జీలు, పన్నులు రాయితీ కల్పించాలని వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. అప్పట్లో అధికారంలోకి వస్తానే వడ్డెరకు న్యాయం చేస్తామని మాట ఇచ్చారు .అదే మాట ప్రకారం ఈరోజు జరిగిన క్యాబినెట్ సమావేశంలో వడ్డెరలు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి కి దోహదపడే విధంగా క్వారీల్లో వడ్డెర సంఘాలకు 15% క్వారీలు కేటాయించడం, సీనరేస్ చార్జీలు, పన్నులు 50 శాతం చెల్లించాలని క్యాబినెట్లో ఆమోదింప చేయటం చాలా సంతోషమని అన్నారు. ఉద్యోగాలను భర్తీ చేయడం కూటమి ప్రభుత్వం తోనే సాధ్యమన్నారు.

## సూగూరు ఆంజనేయ స్వామి ఆలయంలో భక్తులకు పానకం, మజ్జిగ పంపిణీ

**హిందూపురం (మనం న్యూస్) మార్చి 27:** శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం మున్సిపల్ పరిధి లోని సూగూరు ఆంజనేయస్వామి దేవాలయంలో నిర్వహించిన శ్రీరామనవమి ఉత్సవాలను పురస్కరించుకొని హిందూపురం డివిజన్ విద్యుత్ శాఖ ఉద్యోగుల సహకారంతో పానకం,పెసర బేడలు.మజ్జిగ పంపిణీ చేశారు.గత 20 సంవత్సరాలుగా విద్యుత్ శాఖ ఉద్యోగులు ఎంతో దృఢ సంకల్పంతో ప్రతి ఏడాది శ్రీరామనవమి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని పానకం,పెసరబేడలు,మజ్జిగ భక్తాదులకు పంపిణీ చేయడం హర్షించ దగ్గ విషయమని పలువురు పేర్కొన్నారు. అందులో భాగంగానే శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని సూగూరు ఆంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన పలువురుకు పానకం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విద్యుత్ శాఖ డి.ఈ.చంద్రనాయక్ హాజరై పానకం పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించారు. విద్యుత్ శాఖ ఉద్యోగులు ఎంతో ఉత్సాహంతో మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పానకం.పెసరబేడలు. మజ్జిగ భక్తాదులకు అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు.



## భర్తను చంపి ఇంటి ముందే పాతిపెట్టిన భార్య





**కళ్యాణదుర్గం టౌన్ మార్చి 27 మనంన్యూస్:** కళ్యాణదుర్గం మండలం పాతచెరువు గ్రామంలో హృదయ విదారక ఘటన వెలుగులోకి వచ్చింది. భర్తను హత్య చేసి ఇంటి ముందే పాతిపెట్టిన ఘటన శుక్రవారం బయటపడింది. గ్రామస్తులు, పోలీసుల వివరాల ప్రకారం... మృతుడు హనుమంతు (35)కు సుకన్యతో 2009లో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు సంతానం ఉన్నారు. హనుమంతు స్వస్థలం బెలుగుప్ప మండలం హనుమరెడ్డి పల్లి కాగా, వివాహానంతరం పాతచెరువులోనే నివసిస్తున్నారు. నాలుగు నెలల క్రితం హనుమంతు కనిపించడం లేదని సుకన్య కళ్యాణదుర్గం రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు మిస్సింగ్ కేసుగా నమోదు చేశారు. అయితే గురువారం సుకన్య, ఆమె కుమార్తె అమృత మధ్య జరిగిన గొడవతో అసలు విషయం బయటపడింది. కూతురు ప్రేమ వ్యవహారంపై తల్లి అడ్డుపడటంతో జరిగిన వాగ్వాదంలో, తండ్రిని తల్లే హత్య చేసిందని కుమార్తె వెల్లడించినట్లు సమాచారం. దీంతో విషయం బయటకు వచ్చి, నిందితురాలు సుకన్య పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సూగూరు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఉట్లమాను పోటీలు

**– వేలాది మందిని ఆకట్టుకున్న యువ జట్టు.**





**హిందూపురం (మనంన్యూస్) మార్చి 27. :** శ్రీరామనవమి సందర్భంగా సూగూరు ఆంజనేయస్వామి దేవాలయంలో పోటీలు ఆకట్టుకున్నాయి. పట్టణంలో ప్రసిద్ధి గాంచిన శ్రీ సూగూరు ఆంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న శ్రీరామనవమి ఉత్సవాలు ఉత్సాహంగా కొనసాగాయి. ఈ ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన ఉట్లమాను పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉట్లమాను ఎక్కడానికి యువకులు అపార ఉత్సాహం ప్రదర్శిస్తూ జట్లుగా ఏర్పడి పోటీల్లో పాల్గొన్నారు. ఒకరికి ఒకరు సహకరిస్తూ పైకి ఎక్కే ప్రయత్నం చేసిన యువత ఉత్సాహం ప్రేక్షకులను అలరించింది. ఈ పోటీలు భక్తి, సాహసం, ఐక్యతకు ప్రతీకగా నిలిచాయి. ఈ పోటీలను తిలకించేందుకు వేలాది మంది ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. యువకుల ప్రదర్శనకు చప్పట్లు కొడుతూ ప్రోత్సహించారు. ఉత్సవ వాతావరణం మరింత రంజుగా మారింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పుర ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని యువతను అభినందించారు. ప్రతి ఏడాది ఇలాంటి సంప్రదాయ క్రీడలను నిర్వహించడం ఆనందదాయకమని, యువతలో ఐక్యత, ధైర్యం పెంపొందించడానికి ఇవి ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు. శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న ఈ ఉట్లమాను పోటీలు స్థానికంగా విశేష ఆదరణ పొందుతూ పండుగకు మరింత శోభను తీసుకొచ్చాయి.

# నల్లచెరువులో శ్రీరామాలయ నిర్మాణానికి దాతల ఔదార్యం

**– శ్రీరామనవమి సందర్భంగా విరాళాలు వెల్లువ**





**నల్లచెరువు, మార్చి 27 మనం న్యూస్ :** మండల కేంద్రంలోని బసవన్న కట్ట వద్ద పునర్నిర్మాణంలో ఉన్న పురాతన శ్రీ సీతారామలువారి ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందజేస్తున్నారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో దాతలు విరాళాలు అందజేశారు.ఆలయ నిర్మాణానికి కొండకింద వెంకటరమణారెడ్డి, కాంతమ్మ దంపతుల కుమారుడు కొండక్రింద రవీంద్రారెడ్డి రూ.1,00,016 విరాళంగా అందజేసి ఔదార్యాన్ని చాటుకున్నారు. ఆయన స్నేహితులు దామోదర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి కూడా తమ వంతు సహాయ సహకారాలు అందించారు.ఇక మండలానికి చెందిన స్వర్గీయ గోపన నరసింహులు సతీమణి నారమ్మ కుటుంబ సభ్యులు -- గోపన కిష్టప్ప, రెడ్డమ్మ దంపతులు, వారి కుమారుడు రాంప్రసాద్, సతీమణి విజయవాణి కుటుంబంతో కలిసి రూ.50 వేల విరాళం అందజేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా కాలపిచ్చి అదెమ్మ కుమారుడు కె.పి. రామాంజినేయులు రూ.11,111 విరాళం అందించగా,తాండ్రం వేమారెడ్డి సతీమణి తాండ్రం భాగ్యమ్మ రూ.11,000 విరాళం అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దాతలను దుశ్శాలువలతో సన్మానించి అభినందనలు తెలిపారు. మండల కేంద్రంలో నూతనంగా రూపుదిద్దుకుంటున్న శ్రీ సీతారాముల ఆలయం నిర్మాణానికి భక్తులు ఇలా ముందుకు రావడం విశేషంగా మారింది. భక్తి భావంతో ముందుకు వస్తున్న దాతల సహకారంతో శ్రీరామాలయం నిర్మాణం వేగంగా పూర్తి దశకు చేరుకుంటుందని ఆలయ కమిటీ సభ్యులు ఆశ భావం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజల ఆధ్యాత్మిక కేంద్రంగా ఆలయం మరింత వైభవంగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నరసింహారెడ్డి, వేమయ్య, కేసి.వెంకటనారాయణ,మురళి,తెదేపా సీనియర్నాయకులు వాదలపల్లి అబ్దుల్ ఖాదర్,వైకాపా సీనియర్ నాయకులు దశరథనాయుడు,చిన్న మౌలాలి,కృష్ణ మూర్తి, కెపి రామాంజి,నర్సింహులు తదితర గ్రామస్తులు,భక్తులు పాల్గొన్నారు..

# సామాజిక ఐక్యతకు నిదర్శంగా నిలిచిన శ్రీరామనవమి ఉత్సవాలు

**హిందూపురం (మనం న్యూస్) మార్చి 27:** హిందూపురం పట్టణంలోని త్యాగరాజ్ నగర్ లో వెలసిన శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామనవమి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సంటదర్భంగా స్థానిక నాయకులు కలిసి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. దేవాలయం కమిటీ సభ్యులు,నాయి బ్రాహ్మణ సేవా సంక్షేమ సంఘం నాయకులు, ముస్లిం మైనార్టీ నాయకులు, శివాలయం కమిటీ సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వివిధ వర్గాల ప్రజలు కలిసి పాల్గొనడం సామాజిక ఐక్యతకు నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా 4వ వార్డ్ టీడీపీ యువ నాయకుడు షేక్ ఖలీం మాట్లాడుతూ, శ్రీరాముడు ధర్మం,నిజాయితీకి ప్రతీక అని తెలిపారు.ఆయన వ్యక్తిత్వం సమాజానికి ఆదర్శమని, పెద్దలను గౌరవించడం, మాట నిలబెట్టుకోవడం, న్యాయం కోసం నిలబడడం వంటి విలువలను శ్రీరాముని జీవితం మనకు ఆదర్శంగా నేర్పిందన్నారు. సమాజంలో శాంతి, ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకుడు



మహబూబ్ బాషా, నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు బీఎన్ మూర్తి, శ్రీధర్, రమేష్, మంజు, నీలిమా, టీడీపీ యూనిట్ ఇంచార్జి రమణ, వార్డ్ ఇంచార్జులు అశోక్, బాబు, బుడప్ప, పాత్రికేయులు రామాంజి మరియు ప్రదీప్,హిమాలయ రెస్టారెంట్ యాజమాన్యం నరేష్, చరణ్ , స్థానికులు బద్రి, సత్తి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుత్తిలో మత సామరస్యానికి ప్రతీకగా శ్రీరామనవమి సేవ కార్యక్రమం

**గుత్తి మార్చి 27 ( మనం న్యూస్ )** గుత్తి పట్టణంలో సామరస్యానికి నిదర్శనంగా నిలిచే విధంగా ఒక స్ఫూర్తిదాయక కార్యక్రమం జరిగింది. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని గుత్తి పట్టణంలోని కోట రామస్వామి దేవాలయం ఆవరణంలో భక్తులకు సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గుడికి విచ్చేసిన భక్తులకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలుపుతూ, కుల మతాలకు అతీతంగా మానవత్వాన్ని చాటారు. వైఎస్ఆర్సిపి గుత్తి టౌన్ ఐటి వింగ్ అధ్యక్షుడు సులేమాన్ తన మిత్రబృందంతో కలిసి "హిందూ–-ముస్లిం భాయ్ భాయ్" అనే నినాదంతో ముందుకు వచ్చి, భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. మండుతున్న ఎండలో దేవాలయానికి వచ్చిన భక్తులకు చల్లని మజ్జిగ అందించడం ద్వారా సేవా భావాన్ని చాటారు. ఈ కార్యక్రమం అక్కడికి వచ్చిన వారందరికీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా సులేమాన్ మాట్లాడుతూ, "మతాలు వేర్వేరు అయినా మనమంతా మనుషులమే. పండుగలు అనేవి అందరినీ కలిపే వేదికలు కావాలి. పరస్పర గౌరవం, ప్రేమతో సమాజం ముందుకు సాగాలి" అని తెలిపారు. ఆయన సందేశం అక్కడి ప్రజలను ఆలోచింపజేసింది.



ఈ సేవా కార్యక్రమంలో హబీబ్ ఖాన్, సాయి, మనోజ్, గౌస్, గురు నిఖిల్, షేక్షావలి, సురేష్ తదితరులు పాల్గొని తమ వంతు సహకారం అందించారు. కార్యక్రమం విజయవంతం కావడంతో స్థానిక ప్రజలు, భక్తులు నిర్వాహకులను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని, యువత ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ముందుండాలని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# అరటి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**– డి సి సి అధ్యక్షులు ఖా షానవాజ్**



**కదిరి రూరల్ మార్చ్ 26 మనం న్యూస్:** గత కొద్ది రోజుల నుండి జిల్లాలో అకాల వర్షాల వల్ల నష్టపోయిన అరటి మామిడి సినీ రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సత్యసాయి జిల్లా డీసీసీ అధ్యక్షులు కే.ఎస్ షానవాజ్ తెలిపారు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని అనేక సమస్యలతో సతమతమవుతున్నారని ఆయన తెలిపారు రైతులకు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడంతో ఆత్మహత్యలే శరణ్యమంటూ రైతులు మనోవేదనకు గురవుతున్నట్లు ఆయన తెలిపారు నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం అందించి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఇమామ్, మౌజన్‌ల కుటుంబ వివాహ వేడుకలకు ఆర్థిక సహాయం

**– 20వేల ఆర్థిక సహాయం అందించిన సిమ్స్ హాస్పిటల్ ఎండి నిసార్ యాసిన్ ఖాన్**



**కదిరి, మార్చి 27 మనం న్యూస్:** గత నెలలో స్థానిక రైల్వే స్టేషన్ రోడ్, కదిరి సిమ్స్ హాస్పిటల్ ఎండి నిసార్ యాసీన్ ఖాన్ కదిరి ప్రాంతానికి చెందిన దాదాపు 300 మంది ఇమామ్ మరియు మౌజనులకు రంజాన్ కానుకగా కిరాణా సరుకులను పంపిణీ చేశారు. అదే రోజు వారు ఇమామ్ మరియు మౌజన్ లతో మాట్లాడుతూ రాబోయే భవిష్యత్తులో ఇమామ్ మరియు మౌజన్ ల కుటుంబాలలో అమ్మాయి వివాహం జరిగితే తనవంతుగా 20 వేల రూపాయలు నగదు మరియు 50 కిలోల బియ్యాన్ని అందిస్తానని మాట ఇవ్వడం జరిగినది. శుక్రవారం పట్టణంలోని మస్జిద్ ఏ కూబా కు చెందిన మౌజన్ యూసఫ్ ఖాన్ కుమార్తె వివాహానికి నిసార్ యాసిన్ ఇచ్చిన మాట ప్రకారం 20,000 రూపాయలు సహాయాన్ని అందించడం జరిగినది. నిసార్ యాసిన్ ఇదే విధంగా సేవా కార్యక్రమాలతో ముందుకు సాగాలని ఆ అల్లాహ్ కటాక్షం అతనిపై ఎల్లవేళలా ఉండాలని సభ్యులు దువా చేశారు. ఈ కార్యక్రమంలో ముతవల్లి టీ ఇలియాస్, కమిటీ సభ్యులు, ఇమామ్ ,జవహర్, ఫిరోజ్ సిమ్స్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ కోదండ రామస్వామి కళ్యాణ మహోత్సవం



**ఓడి చెరువు, మార్చి 27, మనం న్యూస్ :** శ్రీరామనవమి వేడుక సందర్భంగా మామిళ్ళకుంట్లపల్లిలో శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం అత్యంత వైభవంగా సీతా రాముల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ వేద పండితులు రాఘవేంద్ర స్వామి చేతుల మీదుగా సీతారాముల కళ్యాణ ఉత్సవం ఎంతో ఘనంగా నిర్వహించారు. సుమారు 6 జంటలు ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. కళ్యాణ మ హోత్సవమ సందర్భంగా గ్రామస్తుల ఆహ్వానం మేరకు వందలాది మంది భక్తులు కళ్యాణ మహోత్సవానికి తరలివచ్చారు. శ్రీరామనవమి వేడుక సందర్భంగా మూడు రోజులపాటు జరిగే ఈ మహోత్సవాలలో భాగంగా మొదటి రోజు సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామంలో కోలాటం భజన అన్నదానం కార్యక్రమాన్ని గ్రామస్తుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ ఉత్సవాలకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో మామిళ్ళకుంట్లపల్లికి చెందిన గ్రామస్తులు ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

